# సంస్కరింపబడినదే సంస్కృతి

**సత్యం మాతా పితా జ్ఞానం ధర్మో భ్రాతా దయా సఖా**
**శాంతం పత్నీ క్షమా పుత్రః షడయితే జన బాంధవాః**

ప్రేమస్వరూపులారా!

ఈ ప్రాకృతమైన జగత్తునందు, ఈ విశాలమైన విశ్వమందు, భౌతికమైన ఈ లోకమందు శరీరమునకు శరీరమే మాతగా భావిస్తున్నారు. శరీరములు అశాశ్వతములు. జీర్ణించిపోయేవి శరీరములు. దహించిపోయేది దేహము. కన్నతల్లి, పుట్టిన కుమారుడు ఈ రెండు శరీరములూ నశించేవే! మార్పుచెందే దేహములు, మార్పుచెందే ప్రాణములు, మార్పుచెందే సంబంధములు శాశ్వతములు కావు. ప్రతి మానవునకు, ప్రతి జీవునకు నిజమైన తల్లి సత్యమే!

**సత్యము ఏనాటికి మార్పు చెందునదికాదు**

త్రికాలాభాద్యం సత్యం. నీవు పుట్టక పూర్వము సత్యమున్నది. ఈ సత్యము ఏనాటికి మారునది కాదు. మార్పుచెందనిది, అమృత స్వరూపమైనది, అఖండ స్వరూపమైనది, అమరత్వమైనది సత్యము. కనుక, ప్రాచీన కాలమునుండి భారతీయ సంస్కృతి సత్యమే దైవమని ఘోషించింది. అనగా దైవమే తల్లి, పితా జ్ఞానం. తండ్రి ఎవరు? భౌతిక దేహమును సంరక్షించి అభివృద్ధి పరచి సాకిన వ్యక్తియా తండ్రి? ఇతను కేవలము సంరక్షకుడు మాత్రమే! కానీ, నిజమైన తండ్రి జ్ఞానము. ఈ జ్ఞానమే దైవస్వరూపము. ఉపనిషత్తులందు దైవము 'సత్యం', 'జ్ఞానం' అనే పేర్లతో ప్రకటిస్తూ వచ్చింది. తల్లి-సత్యము. తండ్రి జ్ఞానము. మన సోదరులెవరు? మనకంటె ముందు పుట్టినవారు పెద్ద సోదరులు. తరువాత పుట్టినవాడు తమ్ముడుకూడా సోదరుడే. ఈ దేహసంబంధమైన భ్రాతలు నిజమైన భ్రాతలుకారు. ప్రాకృతమునకు వారు సోదరులే! కానీ, నిజమైన సోదరుడు-ధర్మమే! సత్యము, జ్ఞానము,

sri sathyasai vachanamrutam

ధర్మము దైవస్వరూపాలు. ఇక, దయాసఖి. సోదరి ఎవరు? కేవలము ఈ శరీరసంబంధమైన సోదరినే సోదరిగా భావిస్తున్నాము. కాదు, కాదు. దయయే మన సోదరి. శాంతం-పత్ని. పతి, పత్ని రెండుకూడ శాంతమే! శాంతమే లేక జగత్తే జరగదు. శాంతియే ప్రతి మానవునకు శోభాయమానముగా వెలిగే ఆభరణము. శాంతియే దైవము. కనుక సత్యం, జ్ఞానం, ధర్మం, శాంతి, దైవస్వరూపములే! క్షమ, మన పుత్రుడు. ఇది కేవలము అందరికి లభించేది కాదు. ఈనాటి పుత్రులు కలియుగ ప్రభావముచేత తండ్రి సంపాయించిన ప్రోపర్టీని ఆశిస్తున్నారేగానీ తండ్రియొక్క లక్ష్యముగానీ తండ్రి సత్యమునుకానీ కాపాడేవారు లేరు. తండ్రి శాసనమును, తండ్రి మాటను, తండ్రి ఆశయాలను తుచ తప్పక నడచుకుంటూ తాను ఆడినమాట తప్పకుండా సర్వసుఖములను త్యజించి అరణ్యములో ప్రవేశించి తండ్రి మాటను గౌరవించినవాడు రాముడు. కనుకనే 'రామో విగ్రహవాన్ ధర్మః'. రాముడుకూడా దైవస్వరూపమే! క్షమ దైవస్వరూపమే! ఈ ఆరుగురుమంది ప్రతివానికి సరైన బంధువులు.

### మానవతా విలువలను కాపాడుకునే నిమిత్తమై మానవజన్మ మనకు ప్రాప్తించింది

సత్యం, జ్ఞానం, ధర్మము, దయ, శాంతము, క్షమ యివన్నీ మన నిజమైన బంధువులు. ఈ బంధుత్వమును కాపాడుకునే నిమిత్తమై మానవత్వము మనకు ప్రాప్తించింది. ఈ మానవతా విలువలు మనము ఈనాడు మరచిపోయినాము. నిన్న, నేడు ప్రారంభమైన చరిత్రలను మనము లక్ష్యమునందుంచుకొని జీవిస్తున్నాము. ప్రాచీన చరిత్రలను విస్మరించాము. ఈనాటి మానవుడు నిరంతరము తెల్లవారి లేచినది మొదలు రాత్రి పరుండినంతవరకు విచారములతో, దుఃఖములతో కుమిలిపోతున్నాడు. కారణం ఏమిటి? మన ప్రాచీన సంస్కృతిని మనం విస్మరించటమే! ఆధునిక సంస్కృతిని ఈనాడు అనుభవిస్తున్నాము. ఇది కేవలము క్షణికమైనది. దీనిని విద్యార్థులు గుర్తించుకుని మానవతా విలువలు కాపాడుటకు కంకణము కట్టుకోవాలి. ఈనాడు మనం ప్రేమించవలసినది, ఈనాడు మనం ఆశించవలసినది ఈనాడు మనం సంపాయించవలసినది, విద్యాధనము కాదు. 'ప్రేమ' అనే గుణము సంపాయించుకోవాలి. వైస్ చాన్సలర్ చెప్పారు, మీరు

srisathyasaivachanamrutam

soldiersగా తయారుకావాలని. Soldiers కాదు, soul dears కావాలి. దేహము కాదు. ఈ soldiers రాజకీయ సంబంధమైనది. ఆత్మను ప్రేమించే మెసెంజర్సుగా మీరు తయారుకావాలి. మానవతా విలువలు అభివృద్ధి పరచుకోవాలి. పుట్టినది ఎక్కడ, పెరిగినది ఎక్కడ, భుజించినది ఎక్కడ, గాలి పీల్చుకున్నది ఎక్కడ? ఇవన్నీకూడా పవిత్రమైన భారతదేశమునందే! దీనినే 'హిందువులు' అని చెబుతూ వచ్చారు. 'హిందు' అనగా ఏమి దీని అర్థము? హింసను దూరము గావించేవాడే హిందువని చెప్పాడు, అనిల్‌కుమార్. కాదు కాదు. HINDU అనే ఆంగ్ల పదములోని 5 అక్షరములను విచారించి చూస్తే H-Humanity, I-Individuality, N-Nationality, D-Divinity, U-Unity. ఇది మన Hindu యొక్క సాంప్రదాయము. పంచప్రాణములు, HINDU. పంచేంద్రియములు ఇవే పంచకోశములు. ఇవే పంచతత్వములు. ఇవే పంచభూతములు. భారతీయులు ప్రాచీనకాలమునుండి సంస్కృతిని ఆధారము చేసుకుంటూ వచ్చారు. సంస్కృతి అనగా ఏమిటి? సంస్కరింపబడినదే సంస్కృతి. ఇది వెండి గ్లాసు. దీనిని తయారు చేయాలంటే ఎంత సంస్కరించాలి! వెండిని తీసుకురావాలి, అగ్నిలో వేయాలి, కరగించాలి, మిషనులో వేయాలి, రేకును తీయాలి, తరువాత గ్లాసురూపము తేవాలి. ఇన్ని విధములుగా సంస్కరింపబడిన తరువాతనే ఇది గ్లాసుగా రూపొందుతున్నాది. ప్రతి పదార్థముకూడా సంస్కారముచేత ఉపయోగపడే వస్తువుగా తయారౌతున్నది. నిత్యజీవితములో ఉపయోగపడే ప్రతి పదార్థము సంస్కరింపబడినదే!

**మానవజీవితము అర్థము, పరమార్థముతో కూడినదే!**

భారతీయులే కాదు ఏ దేశీయులైనా

**నిద్దురనుండి లేచి మరి నిద్దుర పోయెడుదాక పొట్టకై**
**హద్దుపద్దు లేక వ్యయమందగ జేయుచు జీవితంబు నీ**
**విద్దెల ధారపోసి అరవిందదళాక్షుని విస్మరించి యే**
**పెద్దసుఖంబు నొందితివొ ప్రీతిగ యోచన చేయు మానవా!**

తెల్లవారి లేచినది మొదలు రాత్రి పరుండునంతవరకుకూడను ఎన్ని యోచనలో, ఎన్ని



srisathyasaivachanamrutam

చింతనలో, ఎన్ని విధములైన అల్లకల్లోలములో జరుగుచున్నవి హృదయములో. ఇవన్నీకూడ సంస్కరింపచేసేదే సంస్కృతి. భారతీయ సంస్కృతి చాలా విలువైనది. అందువల్లనే భారతీయ సంస్కృతియందు ధర్మార్థకామమోక్షములు పురుషార్థములు అన్నారు. ఇవి నాలుగు. మొదటిది ధర్మము కడపటిది మోక్షము. ఈ రెండింటిని ఈనాడు త్రుంచివేసి అర్థకామములలో జీవిస్తున్నారు, ఈనాటి మానవులు. ఈ అర్థకామములు రెండూ ధర్మమయముకావాలి. ధర్మపరము కావాలి. ధర్మజీవితముకావాలి. అందులోనే అర్థమునకు విలువ ఉంటున్నాది. మానవ జీవితము అర్థము, పరమార్థముతో కూడినదే! జీవిత అర్థము, పరమార్థము. రెండింటి సమ్మిళిత స్వరూపమే మానవ జీవితము. ఇలాంటి మానవతా విలువలు మనం విస్మరించాం. కనుకనే మానవుని విలువ తరిగిపోయింది. ఈనాడు ప్రపంచములో ఏ చిన్నవస్తువునైనా నీవు కొనటానికి వెళ్ళు, చాలా విలువ పెరిగిపోయింది. ఆఖరుకు ఊద్చే పరకకూడా విలువ ఎక్కువైపోయింది. కాని, మనిషికి వెల తగ్గిపోయింది. మనిషికి విలువయే లేదు. కారణం ఏమిటి? మనిషిలో ఉండవలసిన గుణములు అతనిలో లేకపోవటంచేత అతనికి విలువ పోయింది. మానవతా విలువలు మానవునికి అత్యంత ప్రధానమైనవి, ప్రమాణమైనవి. ఈ ప్రమాణములను నిత్యజీవితములో ఆచరణరూపమున నిరూపిస్తూ రావాలి. మాటలను పవిత్రము గావించాలి. తనయొక్క చేష్టలను పవిత్రము గావించాలి.

**నైతికము, ధార్మికము, ఆధ్యాత్మికములతో కూడినదే మానవ జీవితము**

**నేటి విద్యార్థులార! నా మాట వినుడి**
**పరుషవాక్యము ఎప్పుడు పలుకకుడు**
**పరుషవాక్యములు హానియగును**
**రూమురూముకు పోవుట రోగమగును**
**విద్యార్థి జీవితము లైటు కావలయును**

మొట్టమొదట నేర్చుకోవలసింది, మాటలను చక్కగా పలకాలి. You can't always oblige, but you can speak always obligingly. రూమురూముకు బయలుదేరేది rat and cat. ఈ గుణాలు

srisathyasaivahanamrutam

చక్కగా సరిదిద్దుకుంటే మీరు ఎంతైనా బాగుపడుతారు. ఇది సంస్కారము. భారతీయ సంస్కృతియందు మూడు ప్రధానము. నైతికము, ధార్మికము, ఆధ్యాత్మికము. ఈ మూడింటితో కూడినదే మానవుని జీవితము. మొట్టమొదట నైతికము. మన సంకల్పములు పవిత్రమైన సంకల్పములు కావాలి. ఈ నైతిక సంకల్పము వచ్చేటప్పటికి వాక్కు అనే ధార్మికము అక్కడ బయలుదేరుతుంది. ధార్మికము మనలో ఆవిర్భవించిన తక్షణమే ఆధ్యాత్మికము అవతరిస్తుంది. కాబట్టి thoughts, words, actions, ఈ మూడింటి ఏకత్వము రావాలి. దీనినే the proper study of mankind is man, అన్నారు. మనము మానవునిగా పుట్టాము. మానవునిగా జీవిస్తున్నాము. ఎన్ని విద్యలో నేర్చుకుంటున్నాము. తెలివితేటలను పెంచుకుంటున్నాము. ఎన్ని పెంచుకున్నా అన్నింటికి ప్రధానమైనది, ప్రమాణమైనది ప్రేమ, ప్రేమ, ప్రేమ. సత్యములోకూడా ప్రేమ ఉండాలి. భగవద్గీత 'నీవు సత్యము చెప్పినా ప్రీతి కలిగించే సత్యము చెప్పు. అసంతృప్తి కలిగించే సత్యము చెప్పవద్దు. ఉద్వేగము వచ్చే సత్యాన్ని చెప్పకూడదు. ప్రీతికరమైన సత్యము చెప్పాలి', అని బోధించింది. కాబట్టి సత్యములోకూడా ప్రేమ ఉంటున్నాది. జ్ఞానం. జ్ఞానములోకూడా ప్రేమ ఉంటున్నాది. జ్ఞానములో ప్రేమలేకపోతే అది జ్ఞానమేకాదు. చెఱకులో మధురమైన రసము లేకపోతే అది బెండు మాత్రమే. మనము జ్ఞానులై ఉండికూడా మనలను మనం తెలుసుకోలేకపోతున్నాము.

**ప్రతి మానవునికి ప్రేమ, ఐకమత్యము అత్యవసరము**

> **ఫలములోని మధురరసం కొమ్మలనుభవించునా!**
> **పూలలోని మకరందం తీగలనుభవించునా!**

చెట్టులో మధుర ఫలములుంటున్నాయి. కానీ చెట్టుకు తెలియదు. తీగలలో మంచి సుగంధపుష్పములుంటున్నాయి. కానీ ఆ creeper కి తెలియదు. కారణం ఏమిటి? ప్రేమ లేదు దానిపైన. కనుక జ్ఞానములోకూడా ప్రేమ ఉంటుండాలి. ధర్మము. ఎవరికైనా దానధర్మం చేయాలంటే ప్రేమలేకుండా వీలవుతుందా? ధర్మములోకూడా ప్రేమ ఉంటున్నాది. శాంతములోకూడా ప్రేమ ఉంటున్నాది. అన్నింటియందు ప్రేమ

sri sathyasai vahini / vachanamrutam

అంతర్వాహిని. ప్రేమలేక ప్రాణమే లేదు. ప్రేమ లేక ఒకరినొకరు ఏమాత్రము చేరి ఉండలేరు. ఐకమత్యమునకు ప్రేమయే ప్రధానము, ప్రమాణము. ప్రతి మానవునికి ప్రేమ, ఐకమత్యము అత్యవసరము.

**ప్రేమ, ఐక్యత అను రెండు నయనంబులే లేని**
**అంధులైరి నేడు అవనియందు**

ఐకమత్యము లేదు, ప్రేమ లేదు. ఇంక ఏవిధంగా జీవితాన్ని గడపటానికి వీలవుతుంది? విద్యార్థులారా! మొట్టమొదట ప్రేమ పెంచుకోవాలి. ప్రేమ ఒక్కటి ఉంటే అన్నిటిని అదే చేకూర్చుతుంది. మీరు ఉత్తరము వ్రాస్తారు. ఆ ఉత్తరమును ఒక కవరులో పెడతారు. కవరును గమ్‌యే లేక అతికించలేరు. కాబట్టి ఒకదానికి ఒకటి అతికించేది గమ్. ఆ గమ్ ప్రేమ. ఆ ప్రేమ ఒకరిని ఒకరికి అతికించుకు పోతుంది. ఒక వ్యక్తికి, ఒక వ్యక్తికి సంబంధము ఏర్పడిపోతుంది. దురదృష్టవశాత్తు భారతదేశము స్వాతంత్ర్యమును సాధించిందిగాని ఐక్యతను సాధించలేకపోయింది.

**అందరియందు ఉన్నది నా ఆత్మయే అనుకుంటే ఏ విధమైన కల్లోలములు హింస జరగటానికి వీలుండదు**

మీకందరికి తెలుసు. పూర్వము అశోకచక్రవర్తి భారతదేశమును పరిపాలించిన చక్రవర్తి. మీరు చూచి ఉంటారు, ఆయన నెలకాల్పిన చిహ్నము నాలుగు వైపుల సింహము తలలుంటాయి. అతనికి కొన్ని సాంప్రదాయములుండేవి. తన ప్రతి జన్మదినోత్సవములో ఎవరో ఒక సామంతరాజ్యమునకు గొప్ప బహుమతినందించేవాడు. ఒకనాడు 50వ జన్మదినము వచ్చింది. అందరు సామంతరాజులను పిలిపించాడు. తూర్పునుండి ఒక సామంతరాజు వచ్చాడు. అశోక చక్రవర్తికి విన్నవించాడు, 'ప్రభూ! ఇంతకు పూర్వము నేను సంపాయించిన దానికంటె మూడు రెట్లు అధికముగా సంపాయించి మీ ఖజానాకు తీసుకువచ్చాను. మూడింతలు రొక్కము అధికముగా తీసుకువచ్చాను', అన్నాడు. తాను సంతోషించినట్టుగా కూర్చున్నాడు రారాజు. తరువాత మరొక సామంతరాజును పిలిపించాడు. అతను లేచాడు. 'మహారాజా! పెట్టవలసిన ఖర్చులు చాలావరకు తగ్గించి,

sri sathyasai vachanamrutam

అధికారులకు జీతాలు తగ్గించి, ధనమును కూడబెట్టి ఆరింతలు అధికముగా తీసుకువచ్చాను తమ జన్మ దినోత్సవమునకు' అన్నాడు. అశోక చక్రవర్తి 'కూర్చోండి' అన్నాడు. పశ్చిమదేశము రాజు వచ్చాడు. 'రాజా నేను ఏమీ తేలేకపోయాను. ఎందుకనగా రాజ్యములో సకాలవర్షములు లేవు. సకాలపంటలు లేవు. కనుక ప్రజలను చిక్కులు పెట్టలేకపోతున్నాను. ఈసారి నేను ఏమి తేలేదు', అన్నాడు. 'సంతోషం కూర్చో'మన్నాడు. దక్షిణదేశమునుండి రాజు వచ్చాడు. 'నేను ఈతూరి పన్ను ఎక్కువగా వేసి ఖర్చులు తగ్గించి అలజడులు జరుగుతుంటే అలజడులు తగ్గించి, అలజడులు అభివృద్ధిపరచేవారిని జైలులో పెట్టి రాజ్యమును ప్రశాంతముగా చేసుకొని వచ్చాను', అన్నాడు. 'సరి, కూర్చో'మన్నాడు. తరువాత మగధదేశపు రాజు నెమ్మదిగా లేచాడు. 'రాజా! నేను తమకు నా ప్రేమను మాత్రమే తెచ్చాను. ప్రజలయొక్క క్షేమమే నాయొక్క క్షేమము. ప్రజల సంక్షేమమును గుర్తించి బీదలకు విద్యాలయములు, వైద్యాలయములు అభివృద్ధి పరచాను. త్రాగటానికి నీరు చాలా అవసరము నూతులు తవ్వించాను. కొలనులు కట్టించాను. కాలువలు తవ్వించాను. ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు కలగకుండా వారి సంక్షేమమే నా క్షేమంగా భావించుకొని వారి ధనమును వారికే వినియోగించాను. ప్రజలందరు చాలా ఆనందిస్తున్నారు. ఏ అధికారి జీతము నేను తగ్గించలేదు. అధికారులకు తగిన ఉత్సాహప్రోత్సాహములందించి వారికే ధనము ఇచ్చి ప్రజా సంక్షేమము అభివృద్ధి పరచండి అని అప్పచెప్పాను. మీ జన్మ దినమునకు నేను ప్రేమను మాత్రమే తెచ్చి యిస్తున్నాను. నా రాజ్యముయొక్క సంక్షేమాన్ని మీకు అర్పితము చేస్తున్నాను. ప్రజలందరు శాంతిసుఖములలో జీవిస్తున్నారు', అని విన్నవించుకున్నాడు. అశోకచక్రవర్తి చాలా ఆనందించాడు. తన పరివారమును పిలిపించి ఏనాడు ఎవరికి అందని గొప్ప బహుమతిని ఈ మగధరాజుకు అందించాడు. దీని అర్థము ఏమిటి? ధర్మచక్రవర్తులు ప్రజా సంక్షేమమే దృష్టియందుంచుకోవాలి. ప్రజలకు ఏది అవసరమో దానిని మాత్రమే అభివృద్ధి చేయాలి. సత్రములు కట్టించాడు. చావడులు కట్టించాడు. రోడ్లు రిపేరు చేయించాడు. స్కూళ్ళు అభివృద్ధి పరచాడు. ఆరోగ్యమునకు వైద్యాలయములు కట్టించాడు. త్రాగటానికి నీరు ఇచ్చాడు. నిత్యజీవితములో అత్యవసరమైనవి. ఇవి ఉంటే ప్రజలలో ఏ విధమైన అలజడులు

sri sathyasai vahini amrutam

జరగవు. కనుక ప్రజలలో ప్రశాంతత కలగాలంటే గీతలో చెప్పినట్లు 'మమాత్మ సర్వభూతాంతరాత్మ' అని, అందరియందు ఉన్నది నా ఆత్మయే అనుకుంటే ఏ విధమైన కలహములు, కల్లోలములు, హింసలు జరగటానికి వీలులేదు. అందరిలో ఉన్నది నా అత్మయే. అప్పుడు ఎవరు ఎవరిని హింసిస్తారు. ఎవరు ఎవరిని బాధిస్తారు. ఎవరు ఎవరిని బాధించటానికి వీలుండదు.

**అందరూ భగవత్స్వరూపులే!**

తన ఆత్మను తాను ప్రేమించుకుంటాడుకానీ హింసించుకోడు. ఒక నిలువుటద్దములో తన నీడ చూచుకుంటే అ నీడను చూచి తాను ద్వేషిస్తాడా? కనుకనే నేను ఏడవ సంవత్సరములో ఒక పద్యము వ్రాసాను.

**నిలువుటద్దములో నీడ చూచుటకు జోడేల?**
**వియత్పథములో వెలిగే చంద్రుని విలోకించుటకు వెలుగేల?**
**ఆత్మప్రబోధము తెలిసి పలుకుటకు గురువేల?**

ఆత్మయే నీ దైవము. ఆత్మయే శివుడు, ఆత్మయే విష్ణువు, ఆత్మయే బ్రహ్మ. ఆ విధమైన తత్త్వము గుర్తించటానికి మరొక గురువు ఎందుకు? ప్రతి మానవునియందు ఉన్నది ఒకే భగవంతుడే! అందరు భగవత్స్వరూపులే! ఈ విధమైన భావమును మనం అభివృద్ధిపరచుకుంటే కలహములకు కల్లోలములకు ఏమాత్రం అవకాశము ఉండదు. ఈనాడు దేశములో ఇలాంటి పవిత్రమైన భావములు విస్మరించారు. అసలు కంటికికూడా కనిపించటంలేదు. ఎక్కడ చూచినా ద్వేషము. ఎక్కడ చూచినా అసూయ, ఎక్కడ చూచినా స్వార్థము, ఎక్కడ చూచినా స్వప్రయోజనము. ఈ దుర్మార్గ లక్షణాలు పెరిగిపోవటంచేతనే పవిత్రమైన సంబంధము వీడిపోతున్నాది.

**'నేను' అనేది అనంతము, శాశ్వతము**

మనలో ఉన్న సంబంధము ఏకాత్మ సంబంధము. I and you are one అనే సత్యమును మనం గుర్తించాలి. ఎవరు You, not you, not you, not you, You I...I అందరూ I నే. I and you

sri sathyasai vachanamrutam

are one, you means GOD. అది ఒక్కడే. రామయ్య ఎవరు అంటే 'నేను' (I)అని లేస్తాడు. నేను అంటాడు. కృష్ణయ్య ఎవరు అంటే యింకొకడు 'నేను' అని అంటున్నాడు. ధర్మయ్య ఎవరంటే 'నేను' అంటాడు. అందరినుండీ వచ్చే జవాబు I, I.. నేను, నేను. భిక్షగానిమొదలుకొని, కోటీశ్వరునివరకు తనని తాను పరిచయం చేసుకున్నప్పుడు 'నేను ఫలాని భిక్షగాడిని స్వామి!', 'నేను ఫలాని యజమానిని స్వామీ!', 'నేను ఫలాని ఆఫీసర్ని స్వామి!', 'నేను ఫలాని రైతుని స్వామి!' అని 'నేను' అనే పదమును ఉపయోగపెడతాడు. కనుక, భగవంతునికి మొట్టమొదటి నామకరణం 'I' అనగా నేను అని పేరు పెట్టారు. అదే 'అహం'. తర్వాతనే 'ఓం' వచ్చింది. అహం మొట్టమొదటిది. ఓం తర్వాత వచ్చింది. కనుక 'నేను' అనేది దైవత్వమే! కనుకనే 'మమాత్మ సర్వ భూతాంతరాత్మ'. 'నేను' అనేది అందరియందు వుంటున్నాది. ఎవ్వరైనా కాని 'నేను' అని చెప్పకుండా వుండేవాడు లేడు. 'నేను ప్రొద్దున్న వచ్చానండి' అంటారు. 'నేను వెళ్తున్నానండి', 'నేను భోజనం చేస్తున్నాను'. 'నేను నడుస్తున్నాను' ఇలా అన్నింటికీ మొదట 'నేను', 'నేను' అనేది వస్తుంది. 'నేను' అనేది అనంతము, శాశ్వతము. 'నేను' అనే పదమునకు ప్రక్కన 'మనిషి' అని పెట్టినప్పుడు. 'నేను మనిషిని' అంటున్నాము. 'నేను' అనంతము, అంతమయ్యేది 'మనిషి'. అనంతంగా వుండేది నేను. కనుక మనిషి అనేది అనంతంకాదు. అంతముతో కూడినవాడు. 'నేను' అనేదానికి అంతమే లేదు. అనంతం, అనంతం. కనుకనే 'సత్యం జ్ఞానం అనంతం బ్రహ్మ' అన్నారు. బ్రహ్మ అనే దానికి సరియైన అర్థంలేదు. అహం. అందువల్లనే వేదాంతమునందు 'అహం బ్రహ్మాస్మి' అని చెప్పబడింది. అహం, బ్రహ్మ రెండూ ఒక్కటే. బ్రహ్మ అంటే ఏమిటి? ఏదో నాల్గు ముఖాలు పెట్టుకొని సినిమాల్లో చూపించేది కాదు, బ్రహ్మ. బృహత్ స్వరూపము. విశాలం.....Expansion of Love is బ్రహ్మ. కంట్రాక్షన్ of Love is death. బ్రహ్మ అనగా Expansion of Love. ఎక్కడ చూసినా విశాలం. అందువల్ల దైవంలేని చోటులేదు.

**మన హృదయమే భగవత్స్వరూపము**

ఒకానొక సమయంలో భాగవతంలో చక్కని ఉదాహరణ యిచ్చారు. ఒక రోజున ఒక గోపిక యింట్లో ఎవరో తలుపు తట్టినట్టయింది. గోపిక తలుపు తీద్దామా? అనుకుంది. తీస్తే

srisathyasaivachanamrutam

ఎవరైనా లోపల ప్రవేశిస్తారేమో అని తీసేదా? వద్దా? అని అనుమానం వచ్చింది. తనకు తానే యోచన చేసుకుంది, 'నాలో, నీలో వున్నదంతా ఒక్కడే. ఒక్కడే అయినపుడు తలుపు తెరిస్తే ఏమి? మూస్తే ఏమి? కనుక ఎక్కడ చూసినా వున్న బ్రహ్మ ఒక్కడే నాలోన, నీలోన వుండే వెలుగు ఒక్కటే' అని భావించింది. ఇంకా ఇలా అనుకుంది.

**వేయబోవని తలుపు**
**తీయమంటూ పిలుపు**
**హృదయమెందుకో నవ్వుగొలుపు.**

మన బలహీనతవలన తలుపు వేస్తున్నాము అంటుంది. మన బలం వస్తుంది, 'తీయ'మంటూ పిలుపు వినపడుతుంది. ఈ రెండింటియందు సంధిగ్ధావస్థనుచూసి 'హృదయమెందుకో నవ్వు గొలుపు'.

**విశ్వమంతా ప్రాణవిభుని మందిరమైన**
**వీధి వాకిలి ఏదటోయి**

ఎక్కడ చూసినా యిల్లే వుండినప్పుడు, యింక వీధి ఎక్కడుంది? దానికి వాకిలి ఏది? ఎక్కడ చూసినా మందిరమే వుంటున్నది. వేరే ఒక ఇంచయినా స్థలం లేదు. కాబట్టి వీధి వాకిలి ఎందుకు పెట్టుకోవాలి?

**వీణతంత్రులు మీటి**
**ప్రాణతంత్రులు నాటి**
**ఆనంద బాష్పములతో**
**ఆత్మార్పణము చేసి**
**కైలాసమే చూడరా**
**ఓ జీవా! వీధి వాకిలి అదియేరా!**

అంతా మనయందే వుంది. మన హృదయమే భగవత్స్వరూపం. బలహీనతకు మన హృదయమే కారణం. బలమునకు మన హృదయమే కారణం. దోషరహితులకే బలం

sri sathyasai vachanamrutam

వస్తుంది. దోషికే భయం వస్తుంది. దోషరహితులకు భయమే వుండదు. ఆ ప్రేమ తత్త్వమే కలదు మనలో. కనుకనే దైవాన్ని ప్రేమించి, ప్రేమించి ఆ భయాన్ని దూరం చేసుకోవాలి. అప్పుడే నీ హృదయకవాటం తెరచుకుంటుంది. ఆ హృదయకవాటం తెరచుకోవటమే కైలాసం. అదియే మన విలాసము. అదియే మన నివాసం. అన్నింటికీ హృదయమే మూలకారణం. కనుక విద్యార్థులారా! ఈనాటి విద్యార్థుల హృదయాలంతా చాలా కల్మషమయంగా వుంటున్నాయి. కాదు, కాదు. నిత్యమూ ప్రేమ అనే జలంతో దానిని శుభ్రం చేయండి. శ్రద్ధ అనే విమ్‌ని వేసి తిప్పండి. అప్పుడే మన హృదయం మెరుస్తుంది. Twinkle Twinkle little star, how I wonder what you are. అంతా ఒక్కతూరి జరుగుతూ వస్తుంది. ఆ విధంగా ఒక్కొక్క పిల్లవానిని చూసినపుడు ఒక star లాగా వుండాలి. ఒక్కొక్క విద్యార్థి ఒక్కొక్క star, not a film star. ప్రకాశవంతముగా వుండాలి. మీ ముఖాలలో ఆ ప్రకాశం ఒక star వలె వెలగాలి. ఎప్పుడు వెలుగుతుంది? నిత్యమూ మనం యీ పని చేయాలి. విమ్‌లో తిప్పాలి. అదే విశ్వాసం. ప్రేమ అనే జలంతో కడగాలి. అప్పుడే ఆనందమనేది మనకు లభ్యమవుతుంది.

**అనేకత్వములోని ఏకత్వమును విశ్వసించండి**

దైవ ప్రేమను పెంచుకోండి, జనుల క్షేమాన్ని దృష్టిలో పెట్టుకోండి. అందరియందూ దైవమున్నాడనే సత్యాన్ని మీరు మరువకండి. అందరూ brotherhood of man and fatherhood of God అనే సత్యాన్ని క్రమక్రమేణా పెంచుకొని కట్టకడపటికి నీవు, నేనూ ఒక్కటే అనే భావనలో మునిగిపోండి. అదే మన భారతీయ సంస్కృతిలో ప్రధానసూత్రమైన unity in diversity. అనేకత్వంలోని ఏకత్వాన్ని మీరు విశ్వసించండి. దానినే మన సంస్కృతిలో 'నమస్కారం' అంటారు. ఈ నమస్కారం అంటే ఏమిటి? మానవుని 5 కర్మేంద్రియములు, 5 జ్ఞానేంద్రియములు, విడివిడిగా మొత్తం పదిగా తీసుకోక అన్నింటినీ ఒక్కటిగా చేర్చుకోవటం అదే నమః, నమః. అహంకారం లేనటువంటిది నమస్కారం. కొంతమంది చాలా చిత్రంగా నమస్కారం చేస్తుంటారు. ఇంకా కొంతమంది ఏదో గొడ్డలితో కొట్టినట్లుగా చేస్తారు. రెండు చేతులూ చక్కగా చేర్చాలి. రెండు బొటనవ్రేళ్ళు చక్కగా హృదయాన్ని తాకాలి. హనుమంతుని

sri sathyasai vahini / vachanamrutam

చూడండి. అనగా యీ బొటన వ్రేలు యిదే దైవం. ఇదే సాత్త్వికము, యిదే రాజసికం, యిదే తామసికం. జపం చేసేటప్పుడుకూడా యీ సాత్త్వికంపైన దృష్టి నిల్పుకుని జీవాత్మ, పరమాత్మ రెండింటితో ఆ విధంగా చేయాలి. అప్పుడే ఏకాగ్రత సరిగ్గా కుదురుతుంది. ఈనాడు జీవాత్మపై దృష్టిని పెట్టుకుని జపం చేస్తుంటారు. క్రిందనుండి 3 గుణాలు దానిలో ప్రవేశిస్తుంటాయి. కాదు, మూడు గుణాలను వేరు చేయాలి. జీవాత్మతో మూడు గుణాలేమాత్రం చేరకూడదు. సాత్త్వికంపైన దృష్టి పెట్టి జీవాత్మ, పరమాత్మగుండా చేయి జపం. ఇవన్నీ భారతీయ సంస్కృతిలో ఎంతసూక్ష్మమైనవిగా అందిస్తూ వచ్చాయి! దీనికేమీ నయాపైసా ఖర్చులేదు. ఏ విధమైన శ్రమలేదు. నిరంతరం, నడచుకుంటూకూడా నామస్మరణ చేయి. దైవ చింతన చేసుకుంటూ రా! అలా చేసినప్పుడు జపంకూడా అనవసరమే! ఏ పని చేసినా దైవకార్యంగా భావించి చేయి. ఆ విధంగా చేస్తే Work will be transformed into worship. ఈ విధంగా చేసినప్పుడు జీవితానికెంత శాంతి? ఈనాడు శాంతి లేకపోవడానికి కారణం ఏమిటి? విశ్వాసం లేదు, ప్రేమ లేదు. తనపైననే తనకు విశ్వాసం లేదు. ప్రేమ నీకెలా వస్తుంది? ప్రేమ బజారులో చిక్కె పదార్థంకాదు.

sri sathyasai vachanamrutam

**దైవముకంటె నీవు వేరుకాదు**

కనుక మన స్వరూపమే ప్రేమ. You are the embodiment of love. You are the embodiment of peace. You are the embodiment of truth. You are the embodiment of GOD. నువ్వు దైవముకంటె వేరుకాదు. దైవమే నీవు. కనుక నిన్ను నీవు స్మరించుకో. నీ హృదయాన్ని భగవంతుని పరం చేయి. ఆ ఏకం చేసే సమయంలో నీకు వచ్చే ఆనందం చెప్పడానికి లేదు. అది అనుభవిస్తేనే తెలుస్తుంది. మూగవాని దగ్గరకు పోయి 'చెరకు ఎలా వుందిరా' అంటే చెప్పలేడు. అదే విధంగా సముద్రం చూడనివానిని సముద్రం ఎలా వున్నదని అడిగితే ఏమని చెప్పగల్గుతాడు? అంతా ఎక్కడ చూసినా నీరుగానే వుంటుంది, అంటాడు. సముద్రాన్ని వర్ణించుటకెవరికి సాధ్యం? కనుకనే సత్యస్యసత్యం. సత్యాన్ని పొందాలంటే సత్యంతోనే కలపాలి. నెయ్యి ఎలా వుంది? నెయ్యి మాదిరిగానే వుంది. దానికింకో పోలిక లేదు. కనుక దైవము ఎలా వుందంటే, దైవం ప్రేమగానే వుంటుంది. ప్రేమ ఎలా వుందంటే ప్రేమగానే

వుంటుంది. ఇంకా ఎక్కువగా వుంటే, ప్రేమకు దీర్ఘం యివ్వవచ్చు కాని దానిని యింకోలా చెప్పలేము. కనుక, ప్రేమచేత జీవితాన్ని ధన్యం చేసుకొని సమాజానికి సేవ చేసి తరించు. Love all, Serve all.

**(తేదీ 15-08-1996న భగవాన్ శ్రీ సత్యసాయిబాబావారి దివ్యోపన్యాసము)**

sri sathyasai vachanamrutam